# SADL ప్రాజెక్టు అమలులో గ్రామ సస్యమిత్ర సమాఖ్య మరియు సస్యమిత్ర గ్రూపుల పాత్ర - ముఖ్య మార్గదర్శకాలు

SADL మరియు Value Chain ప్రాజెక్టు కోసం పనిచేసే అన్ని స్థాయిలలోని సిబ్బంది మరియు సస్యమిత్ర గ్రూపు, గ్రామ సస్యమిత్ర సమాఖ్య, సభ్యులకు, మీరందరూ క్రింద కనపరచిన మార్గ దర్శకాలను పాటించవలెనని కోరడమైనది.

SADL ప్రాజెక్టు, Value Chain ప్రాజెక్టులకు సంబంధించి 2020-21 సమగ్ర సంవత్సర ప్రణాళికను అమలు చేయుటకు క్రింది తెల్పిన మార్గదర్శకాలను పాటించాలని సూచించడమైనది. ఎస్.ఎమ్.జి.లలోని ఉప గ్రూపు స్థాయి నుండి, గ్రామ సమాఖ్య వరకు సమగ్ర వార్షిక ప్రణాళిక అమలు చేయుటలో భాగస్వామ్యాలు కావలసి వుంది. మనము ఈ సంవత్సరము ఏమేమి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము, వాటి భౌతిక లక్ష్యాలు, అందుకు కేటాయించిన డబ్బులు, అమలు చేయుటలో పాటించవలసిన ప్రక్రియలను మీకందరికీ వార్షిక ప్రణాళిక ద్వారా తెలియజేయడమైనది. అదనంగా మాస్కుల పంపిణీ మరియు కోవిడ్ బారిన పడకుండా రక్షించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను, రోగ నిరోధక శక్తి పెంచుకొనుటకు వర్షాధార ప్రకృతి వ్యవసాయ పంట పద్ధతులను కూడా ఈ సంవత్సర ప్రణాళికలో కలిపి అమలు చేయవలయును.

**1. గ్రామ సస్యమిత్ర సమాఖ్య సమగ్ర సంవత్సర ప్రణాళికను అమలు చేయుటకు బాధ్యత వహించాలి.**

సమగ్ర సంవత్సర ప్రణాళికను మొదట గ్రామ సస్యమిత్ర సమాఖ్యలో చర్చించి, వాటిని సంస్థ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారము అమలు చేయుటకు గ్రామ సస్యమిత్ర సమాఖ్య బాధ్యత తీసుకోనున్నట్లు నిర్ణయించి తీర్మానము చేయవలయును గ్రామ సమాఖ్య యొక్క ముఖ్యమైన పాత్ర ఏమంటే సంవత్సర ప్రణాళికలోని అన్ని కార్యక్రమాలను సస్యమిత్ర గ్రూపుల వారిగా విభజించి, గ్రూపుల వారీగా కార్యక్రమాల లక్ష్యాలను నిర్ధేశించి, వాటిని అమలు చేయునట్లు పర్యవేక్షణ చేయవలయును. అమలు చేయు ప్రక్రిలో లబ్ధిదారులు ఎవరైనా సంస్థ ఇచ్చిన ప్రోత్సహకాలను ఉపయోగించుకోకపోయినా, దుర్వినియోగము చేసినా వారి నుండి సంస్థ నుండి పొందిన ప్రోత్సాహకాల విలువలను మరియు కొంత పరిహారాన్ని కూడా వసూలు చేయునట్లు కట్టుబాట్లు ఏర్పాటు చేయవలయును. అదనంగా ఎంత పరిహారము చెల్లించాలో కూడా గ్రామ సస్యమిత్ర సమాఖ్య నిర్ణయించాలి. ఆ విధంగా వసూలైన మొత్తమును సంబంధిత సస్యమిత్ర గ్రూపునకు చెందునట్లు నిర్ణయించవలయును. తద్వారా సంస్థ చేపట్టే కార్యక్రమాలు పూర్తిగా సద్వినియోగమై లబ్ధిదారులకు ప్రయోజనము చేకూరుతుంది. ఏదైనా గ్రూపులోగానీ, గ్రూపుల మధ్యగానీ సమస్యలు వచ్చినపుడు వాటిని పరిష్కరించడం మరియు సస్యమిత్ర గ్రూపులలో నిర్ణయాలు పారదర్శకంగా తీసుకోవడము, కార్యక్రమాలను లబ్ధిదారులు సక్రమంగా తీసుకోవడము, కార్యక్రమాలను లబ్ధిదారులు సక్రమంగా ఉపయోగించుకొనునట్లు ప్రోత్సహించడము గ్రామ సమాఖ్య బాధ్యత. గ్రామ సస్యమిత్ర సమాఖ్యలో ఉప గ్రూపు ప్రతినిధులను తప్పని సరిగా హాజరగునట్లు చేసి, వారిని అన్ని నిర్ణయాలలోను భాగస్వామ్యులను చేయవలయును.

**2. గ్రూపు స్థాయిలో వార్షిక ప్రణాళికలోని కార్యక్రమాలను అమలు చేయుటకు సస్యమిత్ర గ్రూపుల బాధ్యత వహించవలయును.**

గ్రామ సస్యమిత్ర సమాఖ్య ద్వారా ప్రతి సస్యమిత్ర గ్రూపునకు వారు అమలు చేయవలసిన కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుంది. ఆ లక్ష్యాల కనుగుణంగా, ఒక్కొక్క కార్యక్రమానికి ఆ కార్యక్రమానికి అర్హులై ఆసక్తి కల్గిన లబ్ధిదారులను మాత్రమే ఉప గ్రూపుల వారీగా ఎంపిక చేయడం

సస్యమిత్ర గ్రూపు బాధ్యత. ఎంపిక చేసిన లబ్ధిదారులకు సంస్థ నుండి లభించే ప్రోత్సాహకాలను అందించి, వారు ఎన్నుకొన్న కార్యక్రమాలను మార్గదర్శకాలకనుగుణంగా అమలు చేయునట్లు చూసే బాధ్యత కూడా సస్యమిత్ర గ్రూపు తీసుకొనవలయును. పంటలకు సంబంధించిన కార్యక్రమాలైతే, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి పంటలు పండించునట్లు పర్యవేక్షణ చేయవలయును. ఏ లబ్ధిదారుడైన మార్గదర్శకాలను పాటించకయున్నా, సంస్థ నుండి వచ్చే ప్రోత్సాహకాలను దుర్వినియోగము చేసినా, వారి నుండి సంస్థ అందించిన ప్రోత్సహకాలకు అదనంగా గ్రామ సస్యమిత్ర సమాఖ్య ముందుగానే నిర్ణయించిన కట్టుబాట్లకు అనుగుణంగా పరిహారమును కూడా వసూలు చేసి గ్రూపు పొదుపు మొత్తములో కలుపుకొనవలయును. అవసరమైతే లబ్ధిదారులను మార్పు చేయవలయును.

**3. ఉపగ్రూపుల పాత్ర, బాధ్యతలు :**

తమ ఉపగ్రూపులో అర్హులైన, ఒక్కొక్క కార్యక్రమానికి ఆసక్తి కల్గిన వారినే తమ ఉపగ్రూపు నుండి లబ్ధిదారులుగా ఎన్నుకొనునట్లు సస్యమిత్ర గ్రూపులో తీర్మానము చేయవలయును. ఎంపికైన లబ్ధిదారులు ఆయా కార్యక్రమాలను సంస్థ నిర్దేశించిన పద్ధతి ప్రకారం అమలు చేయుటకు అంగీకారము చేసుకొనవలయును. సంస్థ నిర్దేశించిన పద్ధతి ప్రకారం లబ్ధిదారులు కార్యక్రమాలను అమలు చేయకపోతే వారి నుండి గ్రామ సస్యమిత్ర సమాఖ్య నిర్ణయించిన కట్టుబాట్ల ప్రకారము, సంస్థ అందించిన ప్రోత్సాహకాల విలువతో పాటు అదనంగా పరిహారమును వసూలు చేసి తమ సస్యమిత్ర గ్రూపులో జమ చేయవలయును.

**4. పరసస్పర సహకారమును ఉపగ్రూపు స్థాయిలో తప్పనిసరిగా పాటించవలయును.**

ముఖ్యంగా ఉపగ్రూపులలోని కుటుంబాల మధ్య పరస్పర సహకారమును ప్రోత్సహించ వలయును. వ్యవసాయ పనులలో కూలీలను, పనిముట్లను, ఎద్దులను మొదలగు వాటిని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటూ ఎవరూ ఇబ్బంది పడకుండా ఒకరికొకరు తోడుగా పనులు చేసుకోవలయును. అవకాశమున్న వ్యవసాయ కార్యక్రమాలలో సస్యమిత్ర స్థాయిలో కూడా పరస్పర సహకారమును పాటించవలయును.

**5. ఇప్పటికే, లబ్ధిదారులను ఎంపిక చేసిన గ్రూపులు :**

ఇప్పటికే కొన్ని గ్రామాలలో కొన్ని సస్యమిత్ర గ్రూపులలో కొన్ని కార్య్రమాలకు లబ్ధిదారులను నిర్ణయించి, విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఆ గ్రామాలలో కూడా ఆయా గ్రూపులలో కూడా మరియు గ్రామ సమాఖ్యలలో కూడా ఈ మార్గదర్శకాలను అమలు చేయు బాధ్యతలను, కట్టుబాట్లను అమలు చేయునట్లు చేయవలయును. మన వార్షిక ప్రణాళికలోని అన్ని కార్యక్రమాలకు ఈ మార్గ దర్శకాలను అన్వయించవలయును.

ఈ మార్గదర్శకాల అమలులో అన్ని స్థాయిలలో సిబ్బంది తగిన విధంగా గ్రామ సమాఖ్యలను, సస్యమిత్ర గ్రూపులను, ఉప గ్రూపులను ఫెసిలిటేషన్ చేయవలయును. గ్రామ సమాఖ్యలకు ప్రాధాన్యతనిచ్చి, ఉప గ్రూపు లీడర్లను కూడా హాజరగునట్లు చూడవలెను. ఎన్ని మీటింగులు అవసరమైతే అన్ని మీటింగులు పెట్టవలయును. అవసరమైనప్పుడు క్లస్టరు స్థాయిలో కూడా మీటింగులు పెట్టవలయును.

అన్ని మీటింగులలోనూ కరోనా జాగ్రత్తలు తప్పని సరిగా పాటించవలయును.

**యాక్షన్ ఫెటర్నా ఎకాలజీ సెంటరు**

ఉప్పరపల్లి రోడ్డు, బెంగుళూరు హైవే,

అనంతపురము - 515 002. ఆం.ప్ర.

తేది : 24-6-2020

ఇట్లు

మీ శ్రేయోభిలాషి,

**డా॥ వై.వి.మల్లారెడ్డి**

డైరెక్టరు